## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:277 | శనివారం 10-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## శ్రీసత్యసాయి జిల్లా జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం

**శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు.**

గోరంట్ల: శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు. గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండాకు చెందిన మురళీనాయక్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు శుక్రవారం ఉదయం సమాచారం అందింది. సరిహద్దులో చొరబాటు దారుల కాల్పుల్లో ఆయన మృతిచెందినట్లు అధికారులు వారికి తెలిపారు.
2022లో అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరిన మురళీనాయక్.. రెండు రోజుల క్రితం వరకు నాసిక్‌లో విధులు నిర్వర్తించారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయన్ను నాసిక్ నుంచి జమ్మూకశ్మీర్‌కు పిలిపించారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున చొరబాటు దారుల కాల్పుల్లో మురళీనాయక్ మరణించారు. ఈ సమాచారం తెలియడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మరోవైపు మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. పేజి 2లో

## ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘన.. డిప్యూటీ కలెక్టర్‌కు సుప్రీంకోర్టు డిమోషన్

**కోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన అధికారి హెూదాను తగ్గిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.**

దిల్లీ: కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన అధికారికి సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆయన హెూదాను తగ్గిస్తూ కీలక తీర్పును వెలువరించింది. డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావును ఎమ్మార్వోగా డిమోట్ చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు వెలువరించింది.



2లో

## మిస్ వరల్డ్ పోటీలకు భద్రత కట్టుదిట్టం.. మే10న గచ్చిబౌలి స్టేడియంలో ఓపెనింగ్ సెర్మనీ






మిస్ వరల్డ్ పోటీలు.. ప్రపంచం అంతా చూసే ఈవెంట్.. ప్రపంచ సుందరీమణులతో పాటు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనే ప్రతిష్టాత్మక పోటీలు. అలాంటి ఈవెంట్ ను తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఛాలెంజింగ్ తో నిర్వహిస్తోంది. ఒకవైపు ఇండియా - పాకిస్తాన్ యుద్ధ వాతావరణంలో ఇప్పటికే ఐపీఎల్ ను వారం పాటు వాయిదా వేసింది బీసీసీఐ. దేశ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో మిస్ వరల్డ్-2025 పోటీలను కట్టుదిట్టమైన భద్రతల నడుమ నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీసుకున్న మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. రేపు (శనివారం, మే 10) గచ్చిబౌలి స్టేడియం లో గ్రాండ్ ఓపెనింగ్ సెర్మనీ ఉన్నందున.. ఈ కార్యక్రమనికి టూరిజం శాఖ పాస్ లు ఉన్న వారికే అనుమతి ఉంటుందని ఆయన చెప్పారు.
ఈవెంట్ కు సంబంధించి ప్రెస్ మీట్ లో డీసీపీ వినీత్ మాట్లాడారు. “స్టేడియం లో జరిగే ఈవెంట్ కు 300 నుండి 350 మంది పోలీసులు బందబాస్త్ లో ఉంటారు. ఇప్పటి వరకు 103 మంది కంటెస్టెంట్స్ వచ్చినట్లు సమాచారం ఉంది. దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని టైట్ సెక్యురిటి ఏర్పాటు చేశాము. గచ్చిబౌలి స్టేడియం, hicc, కంటెస్టెంట్స్ బస చేసే హెూటల్స్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశాము. భద్రతకు సంబంధించి తెలంగాణ డీజీపీ, సైబరాబాద్ సీపీ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు” అని

మిగతా 2లో

## పేదరికం లేని సమాజామే నా లక్ష్యం



- పేదవారు పైకి వ్చేవరకు పోరాడుతా
- అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
- పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
- హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.
పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ..

2లో..

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు



2లో

## హైదరాబాద్‌లో హై అలర్ట్..

**భద్రత కట్టుదిట్టం చేయాలని పోలీసులకు ఆదేశం**

పేజి 2లో



## పాక్‌తో ఉద్రిక్తతల వేళ.. త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.



2లో

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి పొంగులేటి



2లో

## పైలట్ గా అనుభవంతో చెప్తున్నా.. పాక్ పతనానికి అడుగు దూరంలో ఉంది: మంత్రి ఉత్తమ్

పాక్ పతనానికి చివరి అంచులో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భద్రతా బలగాలు లాహెూర్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేశాయని, పాక్ భూభాగంలోకి వెళ్లకుండానే 100 కిలోమీటర్ల దూరం నుంచే రాఫెల్ యుద్ధ విమానం లక్ష్యాలను పేల్చేసిందని తెలిపారు.



2లో

# సంపాదకీయం

## ఏ వెలుగులకీ లెక్కలు

కొన్ని నిర్ణయాలను.. తాత్కాలిక ఆవేశంతోనో, స్పందనతోనో, చిరకాల కోరిక నెరవేరుతుందన్న ఆశావహ దృష్టితోనో చూస్తే చరిత్రాత్మకం అనిపిస్తాయి. సమకాలీన చరిత్రను కొత్త మలుపు తిప్పే శక్తి వాటికి ఉన్నదని భావించేలా మనపై ప్రగాఢ ముద్రవేస్తాయి. 14 ఏళ్ల కిందట సామాజిక, ఆర్థిక కులగణనను (ఎస్ఈసీసీ) చేపడతామని ఆనాటి యూపీయే ప్రభుత్వం ప్రకటించినప్పుడు అన్నిరంగాల్లో సామాజిక న్యాయం, రిజర్వేషన్ల పరిధి బాగా విస్తరించాలని కోరుకుంటున్న వారందరూ అలాగే భావించారు. కులగణన అనేది కులనిర్మూలనకు దారితీస్తుందని ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్‌పాండే ఘనంగా ప్రకటించారు. మరో ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త గేల్ ఆమ్‌వెట్ సమానత్వానికి అవసరమైన విధానాల రూపకల్పనకు కులగణన ఎంత అవసరమో వివరించారు. దాన్ని వ్యతిరేకించే వారందరూ కళ్లముందున్న సామాజిక అసమానతలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కులగణన అనేది సంక్లిష్టమైనది కానేకాదనీ, ప్రతివ్యక్తి దగ్గరికి వెళ్లి నీ కులం ఏమిటి? అని అడిగి దాన్ని నమోదుచేస్తే సరిపోతుందనీ ఆమ్‌వెట్ సూచించారు. అట్లా సేకరించిన సమాచారాన్ని ఇతరత్రా వాటిని ఆధారం చేసుకుని నిపుణులు నింపాదిగా విశ్లేషణ చేసి వివిధ కులాల ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా ఏ వర్గానికి చెందుతారో నిర్ణయించవచ్చని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా చెప్పే కులాల పేర్లను జనాభా సేకర్తలు యథాతథంగా రాసుకోవాలనీ, ముందుగా నిర్దేశించుకున్న కొన్ని కేటగిరీల్లో చేర్చేలా ఫలానా విధంగా సమాచారం చెప్పాల్సిందిగా నిర్బంధం పెట్టకూడదని కూడా సూచించారు. ఎన్నో తర్జనభర్జనల అనంతరం ఆనాడు సామాజిక, ఆర్థిక, కులగణను ఆమ్‌వెట్ లాంటి వాళ్లు సూచించిన పద్ధతిలోనే చేపట్టారు. 6.4 లక్షల 'టాబ్స్'తో 640 జిల్లాల్లో డిజిటల్‌గా సమాచారాన్ని సేకరించారు. జనాభా సేకరణ చట్టం పరిధిలో కాకుండా ఆ కులగణనను వేరుగా నిర్వహించారు. అందుకే జనాభా లెక్కలతో పాటు ఆ సమాచారాన్ని వెల్లడించలేదు. విడిగా కూడా కులాల సమాచారాన్ని బహిరంగపరచలేదు. అంతలోనే ఎన్నికలు వచ్చాయి. యూపీయే ప్రభుత్వం ఓడిపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 2015లో పాక్షికంగా కొంత సమాచారాన్ని వెల్లడించింది.

అది కూడా గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ఆర్థిక సమాచారాన్ని మాత్రమే ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాల్లోని 17.91 కోట్ల కుటుంబాల్లో 7.05 కోట్ల కుటుంబాలు ప్రభుత్వ చేయూత అవసరం లేనివిగా గుర్తించారు. 16 అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆ నిర్ణయానికి వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితులపై 2011కు ముందు కూడా అవసరమైన సమాచారం ఉంది. కానీ దేశవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులను ఏకకాలంలో సర్వేచేయటంతో అంతకుముందు లేనంత స్థాయిలో సమగ్రంగానే సమాచారం లభ్యమైంది. కులగణన కోసం పట్టుపట్టిన వాళ్లకు ఆ సమాచారం సంతృప్తిని ఇవ్వలేదు. వెనుకబడిన కులాల జనాభా ఎంత ఉందో స్పష్టంగా వెల్లడి కావాలనీ దాంతో పాటు వారి విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక పరిస్థితి గురించి స్పష్టమైన గణాంకాలు ఉండాలనీ వారు కోరుకున్నారు. ప్రభుత్వం 2018లో వెల్లడించిన తుది నివేదికలో కూడా కులాల సమాచారాన్ని పొందుపర్చలేదు. రిజర్వేషన్ల కోసం మరాఠాలు చేస్తున్న ఆందోళనలతో సతమతమవుతున్న మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తన వద్దనున్న కులాలవారీ గణాంకాలను ఇవ్వాలని కోరింది. కేంద్రం తిరస్కరించింది. దీంతో సుప్రీంకోర్టులో మహారాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలుచేసింది. తన దగ్గరున్న కులాల సమాచారం చాలా గందరగోళంగా ఉందనీ, దానికి ప్రామాణికత లేదనీ కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహారాష్ట్రలో కులాలు 4,28,677గా తేలాయనీ, ఇక దేశవ్యాప్తంగా అవి 45 లక్షల దాకా నమోదయ్యాయని పేర్కొంది. గందరగోళాన్ని సృష్టించే అటువంటి సమాచారాన్ని వెల్లడి చేయలేమని తేల్చిచెప్పింది. అప్పటికి మహారాష్ట్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీల జాబితాలో 494 కులాలు మాత్రమే ఉన్నాయి. ప్రతి రాష్ట్రంలోనూ ఈ తరహా జాబితాలు ఉన్నాయి.

వాటిని ప్రాతిపదికగా తీసుకుని కులాల జనసంఖ్య లెక్కించినా కొంత ఫలితం ఉండేది. ఎవరికి వారు తమది ఫలానా కులమని చెబితే మారుమాట్లాడకుండా దాన్ని నమోదు చేయాలనే నిర్ణయం మొదటికే మోసం తెచ్చింది. ఈ పరిస్థితిని అధికార యంత్రాంగం ఎందుకు ఊహించలేకపోయిందన్నది ఇప్పటికీ జవాబులేని ప్రశ్నగానే మిగిలిపోయింది. రాష్ట్రాలవారీగా కులాలపై ఎన్నో అధ్యయనాలు అప్పటికే వెలువడిన నేపథ్యంలో ఇదెందుకు జరిగిందన్న విషయాన్ని కూడా ఎవరూ గట్టిగా లేవనెత్తలేదు. అప్పటి సర్వేని వేనోళ్ల పొగిడిన చాలామంది ఆ వైపరీత్యంపై మౌనం పాటించారు. కులాల లెక్కల విషయంలో ఆ గతం పునరావృతం కాకుండా ఏం చేయబోతున్నారన్న దానిపై ఇప్పటికైతే స్పష్టత లేదు. జనాభా సేకరణ చట్టాన్ని సవరించి కులాల లెక్కలను సాధికారికంగా తేల్చుతామని కేంద్రమంత్రుల నుంచి ప్రకటనలు మాత్రం వెలువడుతున్నాయి. ఆ లెక్కలు రాజకీయాల్లో పావులుగా మారకుండా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తన ఘనతగానే భావిస్తోంది. రాహుల్ గాంధీ చేసిన పోరాటంతోనే కేంద్రం దిగివచ్చిందనే ప్రచారాన్ని ముమ్మరం చేసింది. దాంతోనే ఆగలేదు. తెలంగాణలో తమ పార్టీ ప్రభుత్వం చేసిన కులసర్వే సర్వసమగ్రమైందనీ దాన్ని దేశవ్యాప్తంగా అనుసరిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని చెబుతోంది. తెలంగాణ కులసర్వేలో వెల్లడైన విద్య, ఉద్యోగ, ఆర్థిక పరిస్థితులకు సంబంధించి కీలక సమాచారాన్ని బయటపెట్టకుండా అద్భుత ఫలితాల గురించి పదేపదే మాట్లాడటం అసంబద్ధంగా అనిపిస్తుంది. ఆ సమాచారం ఏమిటో తెలిస్తేనే దేశవ్యాప్తంగా అనుసరించతగ్గ నమూనాగా తెలంగాణ సర్వే పనికొస్తుందో లేదో చెప్పగలిగే అవకాశం ఉంటుంది. ఈసారి చేపట్టబోయే జనాభా లెక్కల్లో కులాన్ని ఒక అంశంగా చేర్చినంత మాత్రాన అద్భుతాలు జరుగుతాయని చెప్పలేం. ప్రతి కులానికి సంబంధించి సమగ్ర సమాచారం సేకరించటమే లక్ష్యమైతే జనాభా సేకరణలో చాలా మార్పులను చేపట్టాల్సి వస్తుంది.

ఆస్తులు, ఆదాయాలు, ఉద్యోగాలు, వ్యాపారాలు, హోదాల సమాచారాన్ని కచ్చితంగా సేకరించాలి. అట్లాంటి సమాచారాన్ని సాధారణ జనాభా లెక్కలతో పాటు సేకరించిన సందర్భం ఇప్పటివరకూ లేదు. 2011లో చేసిన కసరత్తు ఆశించిన ఫలితాన్నీ ఇవ్వలేదు. పోనీ సాధారణ జనాభాలెక్కల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించి సేకరిస్తోన్న సమాచారం మాదిరిగానే ఇతరకులాల విషయంలో జరిపితే లక్ష్యం నెరవేరుతుందని చెప్పలేం. ఉదాహరణకు 2011 నాటి జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ప్రతి కులం, తెగ విషయంలో సంఖ్యాపరమైన సమాచారం ఉంది. కానీ కులాలవారీగా ఆర్థిక, విద్యా, ఉద్యోగపరమైన సమాచారం లేదు. ఎస్సీల్లో డిగ్రీ ఎంతమంది చదివారో తెలుస్తుంది. ఎంతమంది నిరక్షరాస్యులు ఉన్నారో వెల్లడవుతుంది. ఎంతమంది భూమిలేని వారున్నారో కనుక్కోవచ్చు. ఎంతమంది ఏ వృత్తుల్లో ఉన్నారో కూడా అంచనాకట్టొచ్చు. కానీ ఏ కులం వాళ్లు నిర్దిష్టంగా ఎక్కడున్నారో తెలుసుకోలేం. ఎవరికి ఉద్యోగాలు ఎక్కువ ఉన్నాయో, ఎవరికి తక్కువ ఉన్నాయో తెలుసుకోలేం. స్థూలచిత్రమే తప్ప విడి కులం పరిస్థితి కనపడదు. జనాభా లెక్కల్లో అటువంటి నిర్దిష్ట కుల సంబంధిత సమాచారమే ఉండి ఉంటే ఎస్సీ వర్గీకరణ సమస్య అంత జటిలమయ్యేది కాదు. కళ్లముందు కనపడే వాస్తవాలతో ఎవరు ఎక్కడ ఉన్నారో తెలిసిపోయేది. వర్గీకరణ వివాదం ఎప్పుడో ముగిసేలా రాజకీయ ఒత్తిళ్లు వచ్చి ఉండేవి. న్యాయస్థానాలూ వాస్తవాలను తొందరగా పరిగణనలోకి తీసుకుని ఉండేవి! పరిస్థితి ఇలా ఉన్న నేపథ్యంలో ఇతర కులాలకు సంబంధించి కూడా ఆ తరహా సమాచారాన్నే సేకరిస్తే అది పరిమితంగానే ఉంటుంది.

దాన్ని సైతం చేపట్టకుండా కేవలం కులాలవారీ జనాభాను మాత్రమే లెక్కిస్తే అది మరింత పరిమితమైన ప్రయోజనాన్నే ఇస్తుంది. కీలక విషయాల్లో ఎవరు.. ఎక్కడున్నారో తెలియని పరిస్థితి వల్ల ఆశిస్తున్న మార్పులు వచ్చే అవకాశాలు తక్కువ. భవిష్యత్తులో రాజకీయ ప్రయోజనాలు ఎటువైపు లాగుతాయో చెప్పలేం. మార్గదర్శకాలు రూపొందితే గానీ స్పష్టత రాదు. అయితే పైన ప్రస్తావించిన రెండు మార్గాల్లో ఏదో ఒకదాన్ని అనుసరించే అవకాశాలే ఎక్కువ! వలసపాలనలో కులాలు, తెగల వారీగా జరిగిన జనాభా లెక్కలకు అవసరానికి మించి ప్రాధాన్యతనూ, విపరీత శాస్త్రీయతను ఆపాదించటం ఇటీవల ఎక్కువైపోతోంది. కులం ఆధారంగా 1931లో

# పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె-క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు-బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

## హైదరాబాద్‌లో హై అలర్ట్..

### భద్రత కట్టుదిట్టం చేయాలని పోలీసులకు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు బాంబ్ బెదిరింపు కాల్ తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్?లో బాంబు పెట్టామంటూ అధికారులకు మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న నేపథ్యంలో విదేశాల నుంచి పోటీదారులు వస్తుండటం.. మరోవైపు ఆపరేషన్ సిందూర్ తో ఉద్రిక్తత నెలకొనడంతో.. ముందస్తు చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు.

పోలీస్ యంత్రాంగం సిటీలో ఎక్కడికక్కడ నిఘా పెంచింది. నగరంలో జనసామర్థ్య ప్రదేశాలైన ఎల్బీ నగర్, వనస్థలిపురంలో రాచకొండ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ముమ్మర తనిఖీలు చేపట్టింది. చాలా కాలంగా ఒకే చోట పార్క్ చేసిన వెహికల్స్.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బస్సుల్లో సోదాలు చేపట్టారు. అనుమానస్పదంగా కనిపిస్తే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

శనివారం (మే 10) నుంచి హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులతో హైలెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు భారీ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విడిది చేసే కేంద్రాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోగా ప్రెస్ అకాడమీ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇవాళ నాంపల్లి ప్రెస్? అకాడమీ కార్యాలయంలో వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన జర్నలిస్టులకు, వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతస్తామన్నారు.

విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్?డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదన్నారు.

తమ ప్రాణాలను లెక్క చేయకుండా జర్నలిస్టులు సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్‌లో భారత్ ఆర్మీకి మద్దతుగా ర్యాలీ

నల్గొండ జిల్లా నకిరేకల్ లో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు . ఈ మేరకు విద్యార్థులు, పోలీసులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్?కుమార్?రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీలు నెలికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తదిరులు పాల్గొన్నారు.

## పైలట్ గా అనుభవంతో చెప్తున్నా.. పాక్ పతనానికి అడుగు దూరంలో ఉంది: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి



రాఫెల్ ను కూల్చేశామని పాక్ అసత్య ప్రచారం చేస్తోందని అన్నారు. తనకున్న సమాచారం ప్రకారం.. పెద్ద పెద్ద గుండ్ల లాంటి సామర్థ్యం ఉన్న బాంబులతో కాల్పులు జరిపి అమాయకులపై దాడి చేసిందని అన్నారు. కానీ ఇండియా భూభాగం నుండే దాడి చేసి డైరెక్ట్ హిట్టింగ్ లో సక్సెస్ అయ్యిందని చెప్పారు.

ఈ సందర్భంగా సైన్యంలో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు మంత్రి ఉత్తమ్. మిగ్ 21 , మిగ్ 23 ఫైటర్ జెట్ పైలెట్ గా పని చేశానని అన్నారు. శబ్దానికంటే రెండున్నర రెట్ల వేగంతో మిగ్ జెట్ లు దూసుకుపోతాయని, స్పీడ్ పెరిగే కొద్దీ వింగ్స్ వెనక్కు వెళ్తాయని తెలిపారు. రన్నింగ్ లో స్పీడ్ పెరిగే కొద్ది రాకెట్ షేప్ లో మిగ్ మిషన్ కనిపిస్తుందని చెప్పారు. భారత్ సైనిక సామర్థ్యంతో పోల్చితే పాక్ ఎక్కడా తూగలేదని, యుద్ధానికి ఇలాగే కాలు దువ్వితే తీవ్ర నష్టం తప్పదని అన్నారు. అవసరమైతే తాను యుద్ధంలో పాల్గొంటానని ఈ సందర్భంగా చెప్పారు.

### హిందూ ముస్లింల మధ్య విభేదాలు పెంచేందుకే దాడి:

పాక్ కాల్పులు జరిపిన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు పని చేశానని అన్నారు ఉత్తమ్. ఉగ్రవాదులు చర్య అమానవియమని మండిపడ్డారు. ఇంట్లో చొరబడి దాడులు చేసిన పాక్ కు బుద్ధిచెప్పడం తప్పనిసరి చర్య అని అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందూ ముస్లిం మధ్య విభేదాలు పెంచాలని ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. పహల్గాం దాడి పాక్ ప్రేరేపిత చర్య అని చెప్పిన మంత్రి.. పాకిస్తాన్ TRF (The Resistent Front) కు మద్దతు పలుకుతూ ఉగ్రవాదులను పోషిస్తోందని అన్నారు.

### పాక్ ఆర్థికంగా కూలిపోయే పరిస్థితి:

పాక్ తయారు చేసుకున్న ఉగ్రవాదంతో వారే ఇబ్బంది పడుతున్నారని మంత్రి ఉత్తమ్ అన్నారు. అంతర్గత కలహాలతో అభివృద్ధి కుదేలైందని, పాక్ ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితిలో ఉందని అన్నారు. పాకిస్తాన్ జమ్మూపైన అటాక్ చేసిందని, పూంఛ్ ఉరి లో కాల్పులకు పాల్పడ్డారని చెప్పారు. గురువారం (మే 8) దాడుల్లో ఇండియన్ ఆర్మీ ముగ్గురు పాక్ పైలెట్లను కూల్చేశారని, ఒకరు ఇండియాకు చిక్కినట్లు చెప్పారు.

## పాక్‌తో ఉద్రిక్తతల వేళ.. త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

మొదటిపేజీ తరువాయి

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నడుమే ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

## శ్రీసత్యసాయి జిల్లా జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం

మొదటిపేజీ తరువాయి

మంత్రి సవిత కల్లితండాకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చెక్కును మురళీనాయక్ తల్లిదండ్రులకు ఆమె అందజేశారు.

### తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ దిగ్భ్రాంతి

దేశ రక్షణలో సైనికుడు మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని ఏపీ సీఎం చంద్రబాబుఅన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీనాయక్‌కు నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు, సైనికుడు మురళీ నాయక్ మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఆయన.. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఆ త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది: బండి సంజయ్

జవాన్ మురళీ నాయక్ మృతి పట్ల కేంద్రమంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ తండ్రి శ్రీరామ్‌తో ఫోన్‌లో మాట్లాడి ఓదార్చి, ధైర్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మురళీ నాయక్ త్యాగం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మురళీ వీరమరణాన్ని యావత్ భారత్ గుర్తుంచుకుంటుందని వ్యాఖ్యానించారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు అధికారులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఇది ఫేక్ బెదిరింపు ఈ- మెయిలా? ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పెట్టారనే కోణంలోనూ అధికారులు విచారణ చేస్తున్నారు.

మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

## మిస్ వరల్డ్ పోటీలకు భద్రత కట్టుదిట్టం..

### మే10న గచ్చిబౌలి స్టేడియంలో ఓపెనింగ్ సెర్మనీ

మొదటిపేజీ తరువాయి

ఈవెంట్ నిర్వహిస్తున్న ఏరియాలో భారీ బందోబస్తు ఉంటుందని చెప్పారు. మాదాపూర్ పరిధిలో మొత్తం 500 మంది బందోబస్తులో ఉంటారని అన్నారు. మాదాపూర్ జోన్ పరిధిలో కమ్యూనియల్ క్రిమినల్ హిస్టరీ ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టినట్లు చెప్పారు. విదేశాల నుండి వచ్చిన కంటెస్టెంట్స్ ప్రయాణించే రూట్స్ మొత్తం ట్రాఫిక్, లా ఎండ్ ఆర్డర్ పోలీసులు కో ఆర్డినెట్ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రెస్ మీట్ సందర్భంగా చెప్పారు.



# కార్మికుల చట్టాల అమలుకై జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలి

- దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు




**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.09)**
జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఈనెల 20వ తేదీన కార్మికుల చట్టాల అమలుకై జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.శుక్రవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలలో పరిశ్రమలలో కరపత్రాలు వాల్పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమాన్ని మార్చిందని ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మిక వర్గంతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని బ్రిటిష్ వారి కాలంలోనే అనేక కార్మిక చట్టాలు పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందని,ఆ చట్టాలను అమలు చేయకుండా దేశంలో ఉన్న కార్పొరేటు పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొస్తూ కార్మిక వర్గంతో అదనపు పని చేయించుకుంటున్నదని, కనీస వేతనము చెల్లించడం లేదని యదేచ్ఛగా కంపెనీ వివిధ సంస్థల యజమానులకు కార్మికులతో ఇష్టానుసారంగా పని చేయించుకోవడానికి అవకాశం ఇస్తున్నదని ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న కార్మిక వర్గానికి పెరుగుతున్న ధరలుతో వేతనాలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల ఉద్యోగ కార్మికులకు చట్టపరమైన హక్కును కల్పించాలని,దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గాన్ని పర్మినెంట్ చేయాలని మోడీ తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని దేశంలో ఉన్న దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పకూడదని తదితర డిమాండ్ల పైన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొనాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు శేఖరు,వేణు,కృష్ణ, చంద్రశేఖర్,లీలమ్మ,ఉమా,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వివాహాది శుభ కార్యక్రమంలో పాల్గొన్న BSR దంపతులు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 9)**
తాండుర్ లో ని జి.పి.ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహాది శుభ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరు లు (సుష్మ-అఖిలేష్)ను ఆశీర్వదించిన %=దీూా జజుూ% బుయ్యని సరళ,శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమములో కోట్పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రారం మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## గాయపడ్డ కుటుంబానికి బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.09)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామ పారిశుద్ధ కార్మికురాలు వారి ఇంటి పై కప్పు పెచ్చు కూలి తీవ్రంగా గాయపడ్డ కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో భువనగిరి ఏరియా హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన అనంతరం బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో 15000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,జాగృతి మండల అధ్యక్షులు నీరుడు జగన్,ఆవుల సాయి కిరణ్,నీరుడు చరణ్,ఊట్ల శ్రీకాంత్,నీరుడు నవీన్ తదితరు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.09)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల సాక్షి రిపోర్టర్ కాటేపల్లి ఆంజనేయులు గౌడ్ బామ్మర్ది సాయి కిరణ్ గౌడ్ - భ్రమరాంబిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి.ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ నియోజకవర్గ పరిధిలో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 9)**
తాండూర్ నియోజకవర్గ పరిధిలోని సాయిపూర్ లోని తులసి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వెంకటేష్-సుష్మిత,కోకట్ రోడ్ లో గల %చీవీ% ఫంక్షన్ హాల్ లో జరిగిన అశోక్-అనుష,కోకట్ రోడ్ లో గల గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రమేష్-సుమిత్ర,సల్లా గార్డెన్ లో జరిగిన ఆనంద్-మహేశ్వరి,వీరశైవ ఫంక్షన్ హాల్ లో జరిగిన సాయి కుమార్-సాత్విక వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వధూవరులని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమములో రవీందర్,కేశవ రావు,బిర్కెట్ రఘు,శివానంద్,అయ్యూబ్, సంకేత్,ఆనంద్ గౌడ్,వెంకట్,తధితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం మేము సైతం

- NDF కు RBOL నుంచి 2 లక్షలు విరాళం
- భాద్యతను చాటుకున్న RBOL CEO శ్రీనివాస్ రెడ్డి మరియు ఉద్యోగులు



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే9)**
దేశం కోసం మేము సైతం అంటూ తాండూర్ RBOL CEO బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మరియు ఉద్యోగులు వారి భాద్యతను చాటుకున్నారు.సైనిక కుటుంబ సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన జాతీయ రక్షణ నిధి NDFకు శుక్రవారం RBOL తరపున CEO శ్రీనివాస్ రెడ్డి,MD సరళా రెడ్డి,CFA అరవపలి వేణు ఉద్యోగులు రూ.2లక్షలు విరాళం అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాశ్మీర్ పహెల్గామ్ ఉగ్రధాడికి ప్రతికారంగా భారత ప్రభుత్వం, సైన్యం విరోచితంగా చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తమ్ చేశారు.ఈ క్రమములో భారత సైనిక కుటుంబ సంక్షేమం కోసం భారత సైన్యం ఏర్పాటు చేసిన NDF కు తమ వంతు భాద్యతగా విరాళం అందజేయడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలిచి భాద్యతను చాటుకోవాలన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.09)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ సహకారంతో కొండమడుగు గ్రామానికి చెందిన కనుకబోయిన గోపాల్ కి,ఉప్పల రంగాచారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ లతా రాజేష్ బాబు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి,మాజీ వార్డు సభ్యులు పెట్టబోయిన రాము,భాషబోయిన రాము,చంద్రగాని కొండల్ గౌడ్,జల్లి అంజయ్య,ఆరుముళ్ళ యాదయ్య, సంకూరి కిష్టయ్య,కడెం చిన్న ఐలయ్య,సాయి రెడ్డి,సంకూరి జగదీష్,సంకూరి కృష్ణ,సంకూరి పాండు,సంకూరి నరేష్,సంకూరి అనిల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్ పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే BMR



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే9)**
అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాలాల్ మండలం రాఘవపూర్ వాస్తవ్యులు మ్యాతరి అనంతయ్య కు రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేలు) మరియు పగిడ్యాల్ గ్రామ వాస్తవ్యులు నేతి వెంకటమ్మ కు రూ. 2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేయించి స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

## పలు శుభకార్యములకు హాజరైన ఎమ్మెల్యే కుంభం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామ వాస్తవ్యులు గడ్డం బాల్ రెడ్డి మనవరాలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వేడుకలో యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివ,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు ఆకుల నర్సింగరావు నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వేడుకలో ఆల్వా మోహన్ రెడ్డి,గుడూరు మైపాల్ రెడ్డి,గాల్ రెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.బీబీనగర్ మండల సాక్షి రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ మేనల్లుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.

## హుజూరాబాద్‌లో హాకీ కోచింగ్ శిబిరం - సీనియర్ల శిక్షణతో ఆకర్షణ



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ హుజూరాబాద్ మే 09**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో సమ్మర్ క్యాంపులో భాగంగా హాకీ క్రీడాకారులకు ప్రత్యేక కోచింగ్ శిబిరం నిర్వహిస్తున్నారు.హాకీ క్రీడలో పేరుపొందిన హుజూరాబాద్ నుంచి అనేకమంది అనుభవజ్ఞులు ఈ శిక్షణలో భాగస్వాములు కావడం గర్వకారణంగా మారింది.ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో సీనియర్ హాకీ క్రీడాకారులు యువ క్రీడాకారులకు నైపుణ్యాలను బోధిస్తున్నారు.యువతలో హాకీపై ఆసక్తిని పెంచడం, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సహించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యం.హుజూరాబాద్ హాకీ ఆటగాళ్లకు గడ్డగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతం ఇప్పుడు మరింత క్రీడా ప్రతిష్టతను అభివృద్ధి చేసుకుంటోంది.

## శ్రీ మహారాణ ప్రతాప్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ PMR మరియు MLA BMR



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 9)**
ధైర్యానికి మరియు దేశభక్తికి చిహ్నమైన మహారాణా ప్రతాప్ సింగ్ జన్మదినం ఆయన మొఘల్ చక్రవర్తి అక్బర్‌తో పోరాడిన తీరు,రాజపుత్ వీరత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని మహారాణా ప్రతాప్ తన జీవితాంతం స్వాతంత్ర్యం కోసం పోరాడారు.మరియు ఆయన కథలు నేటికీ భారతీయులు అందరికి స్ఫూర్తినిస్తాయి. అన్నారు ఇట్టి కార్యక్రమం లో సూరజ్ సింగ్ ఠాకుర్, బషీరాబాద్ మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్ గారు, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ళ నర్సింహులు,ఉమేష్ సింగ్ ఠాకుర్,గడ్డలి రవీందర్,మాజీ సర్పంచ్ కేశవరావు,బిర్కెట్ రఘు,అయ్యుబ్,సంకేత్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 9)**
తాండూరు పట్టణంలోని వీరశైవ,భవాని,సల్లా గార్డెన్స్, GPR,JMS,గోల్డెన్,వెంకొంబ, తులసీ గార్డెన్స్ లలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమములో TPCC ప్రధాన కార్యదర్శి ధారాసింగ్,తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,DPCC మాజి అద్యక్షులు నర్సిములు,కాంగ్రెస్ పార్టీ A బ్లాక్ ప్రెసిడెంట్ లోంక నర్సిములు మరియు సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు,యువనాయకులు తధితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పి విట్టల్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 9)**
నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆ వేద మంత్రాల సాక్షిగా ఒక్కటైన నూతన దంపతులను తాండూర్ మాజీ %మీూా% పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకుడు పి.విట్టల్ రెడ్డి ఆశీర్వదించారు.తాండూరు పట్టణ వ్యాప్తంగా జరిగిన వివాహది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు గూడాల చందర్, మారేపల్లి వెంకట్‌రెడ్డి, రాంలింగా రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

● బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసరి మధుకర్ రావు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ హుజురాబాద్, : మే 09**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని హుజురాబాద్ 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చలేదని ఆయన తెలిపారు. ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 18 నెలలు కావస్తున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నిలుపుకోలేదని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదని, అలాగే సిలిండర్ ధర 500 రూపాయలకే ఇస్తామని హామీ ఇచ్చినప్పటికి అది సక్రమంగా మహిళలకు అందడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి స్థలం ఇస్తామని చెప్పి దాని ఊసే లేదని అన్నారు. అలాగే జీవిత పథకం కింద అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రతి నెల రూ. 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదని, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగులు ఉపాధి కోసం స్వతహాగా యూనిట్లు పెట్టుకొని ఉపాధి పొందుదామంటే బ్యాంక్ అధికారులు సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్లు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి వైపు దృష్టి సారిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలా అనడం సిగ్గుచేటని అన్నారు. కళాశాల, యూనివర్సిటీలలో విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఇంత వరకు గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ రాక విద్యార్థులు అప్పులు చేసి ఫీజులు కట్టారని, కానీ ఇప్పటి వరకు వారికి ఎలాంటి స్కాలర్ షిప్ అందలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, అభివృద్ధి అంటేనే కెసిఆర్ అని మధుకర్ రావు తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతీది అమలు చేయాలని ఆయన కోరారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా మహబూబాబాద్ ఎమ్మెల్యే



● డా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 9**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కాకతీయ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధరంసోత్ ఆశా–నారాయణ్ సింగ్ నాయక్ దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు .

# సమ్మర్ క్యాంపు ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**జన సముద్రం న్యూస్ భీమారం మే 9:**

భీమవరం మండలంలోని కొత్త పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు ను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం రోజున సందర్శించారు, తరగతుల నిర్వహణ విద్యార్థుల హాజరు గురించి సమ్మర్ క్యాంపు వాలంటీర్ గోదారి మైనను వివరాలు అడిగి తెలుసుకున్నారు

# న్యాయశాఖ ఉద్యోగి కుదితి. వెంకటరెడ్డి న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గుండెపోటుతో మృతి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 9**



మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగి కుడితి. వెంకట్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ గత పది రోజులుగా గుండె మరియు మెదడుకు సంబంధించిన వ్యాధితో 8 తేదీ రాత్రి సుమారు 8:30 గంటల కు ఏ ఐ జి హాస్పిటల్ , గచ్చిబౌలి హైదరాబాద్ నందు మరణించినారు వారు మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా తన బాధ్యతలు నిర్వహిస్తూ వారి మరణం పట్ల న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ముబీన్ అహ్మద్,అసోసియేటె ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస శ్రీనివాస్ వారి స్వగ్రామము మరిపెడ కు వెళ్లి వెంకటరెడ్డి భౌతికకానికి పూలమాలవేసి పరామర్శించినారు వారి మరణము పట్ల శ్రద్ధాంజలి ఘటించారు వారు లేని లోటు ఎంతో బాధాకరమని మృతుడు వెంకటరెడ్డికి భార్య కుమార్తె ప్రహర్షిని 13 సంవత్సరాలు, కుమారుడు కార్తీక్ 10 సంవత్సరాలు ఉన్నారు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పిల్లలను చూసి తోటి ఉద్యోగస్తులు కంటతడి పెట్టినారు వెంకట్ రెడ్డి కుటుంబానికి సూపర్ఇండెంట్లు నరసింహమూర్తి, సంతోష్, వెంకన్న, డోలి అనిల్ కుమార్, కళ్యాణ్, స్వరూప రాణి మరియు న్యాయశాఖఉద్యోగులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు జిల్లా యూనిట్ ఉద్యోగులందరూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా ప్రాంగణంలో రెండు నిమిషాల పాటు సంతాపం మౌనం పాటించారు

# అక్రమ కేసులు ఎత్తివేయండి



● గిరిజనుల కోసం పోరాడితే అక్రమంగా కేసులు పెడతారా

● సాదుల శ్రీనివాస్, పెరుగు కుమార్ డిమాండ్

**మహబూబాబాద్ జిల్లా రాత్రిది జనసముద్రం న్యూస్ మే 9**

మహబూబాబాద్ జిల్లా గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం సలార్ తండా గిరిజనుల భూములు అక్రమంగా లేకుంటే వారికి మద్దతుగా పోరాటం చేసిన కేసులో భాగంగా నేడు కోర్టుకు హాజరవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలపై ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి కోర్టులు జైల చుట్టూ తిప్పారని అన్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం అక్రమంగా సలార్ తండా గిరిజనుల భూములు లాక్కుంటే వారి మద్దతుగా ధర్నా చేస్తే అక్రమంగా కేసులు పెట్టారన్నారు గిరిజనుల కోసం పోరాటం చేసిన సందర్భంగా వారికి ఎకరాకు 21 లక్ష ల రూపాయలు పరిహారం అందించారన్నారు ఇది ఉద్యమకారుల విజయం అన్నారు ఇంతవరకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఎత్తివేయలేదు అన్నారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ శివాజీ సురేందర్ మంగ్యా వెంకన్న బాలాజీ లు హాజరైనారు

# బి. ఆర్. కే కేఫ్ & ఐస్ క్రీమ్ మ్యాజిక్ షాప్ ను ప్రారంభించిన



● సీఐ పెండ్యాల దేవేందర్

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 9**

మానుకోట జిల్లా కేంద్రం రాధాకృష్ణ బొమ్మ సెంటర్ నందు బి. ఆర్. కే కేఫ్ మరియు ఐస్ క్రీమ్ మ్యాజిక్ షాప్ ను ప్రారంభించిన సీఐ పెండ్యాల దేవేందర్. మహబూబాబాద్ జిల్లా కంకర బోర్డు ఉన్నత పాఠశాలలో 2015 వ సంవత్సరంలో చదివిన స్నేహితుల ప్రోత్సాహంతో భద్రం, బాలకృష్ణ లు మిత్రులతో కలిసి ఐస్ క్రీమ్ షాపును ప్రారంభించారు. ప్రారంభోత్సవ అనంతరం సీఐ పెండ్యాల దేవేందర్ షాప్ యజమానులను శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రుడు భద్రం, బాలకృష్ణ, వినయ్ కుమార్, మోహన్ సంతోష్ పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడి దారుణం

● తెలంగాణా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.09)**



జనసముద్రం న్యూస్ భువనగిరి:–ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నగరంలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి దారుణమని తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా అన్నారు.పోలీసుల దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజున జిల్లా కేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల పై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయని,అక్రమ అరెస్టులతో పత్రికలు,జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహాలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని,ఎలాంటి నోటీసులు లేకుండా ఎడిటర్ ఇంటిపై పోలీసులు దాడులు చేయడం,రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛా ప్రకటనపై దాడి చేయడం దారుణమని అన్నారు.ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్ప పత్రికలు, పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం దారుణ చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్,టిజెయు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,టిజెయు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో, ఎం పి ఓ,






**జన సముద్రం న్యూస్ జైపూర్ మే 9:**

జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో గల నర్సరీని శుక్రవారం రోజున జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు, సందర్శించారు, జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామ ప్రజల త్రాగునీటి అవసరాల దృష్ట్యా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సహకారంతో నర్సరీ వద్ద నూతనంగా వేస్తున్న బోర్వెలను పరిశీలించినట్లు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇస్తున్న నర్సరీని సందర్శించి ప్రతి రోజు ఉదయం సాయంత్రం మొక్కలకు నిర్వహించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి సూచించడం జరిగిందని, వేసవి శిక్షణ శిబిరం ను సందర్శించి పిల్లలు అందరూ ప్రతి రోజు శిక్షణ శిబిరంకు హాజరయ్యేలా చూడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి సాయి కిరణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు,




**జన సముద్రం న్యూస్ భీమారం మే9:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన భీమారం మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయి, కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు, భీమారం తహసిల్దార్ ఎం సదానందం మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో 57 భూ సంబంధిత సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

# పవర్ ప్లాంట్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి:

**జన సముద్రం న్యూస్ జైపూర్ మే 9:**



జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిపాలన భవనం లో గల కాన్ఫరెన్స్ హాలు నందు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్, (ఈ అండ్ ఎం) కె, శ్రీనివాసులు, సిఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులతో శుక్రవారం రోజున అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు, సమావేశంలో జనరల్ మేనేజర్, (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్ర పోలీసులు సింగరేణి యాజమాన్యం సూచనల మేరకు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ఐడి కార్డు వెంట తెచ్చుకోవాలని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయట ప్రాంతాలకు వెళ్లరాదని, అలాగే తమ పరిసర ప్రాంతాలలో, పవర్ ప్లాంట్ పరిసరాలలో అనుమానితులుగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే సెక్యూరిటీ(8332974224 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఏదైనా వస్తువులు గాని, పార్సిల్స్ గాని వస్తే తీసుకోరాదని, ఉద్యోగులందరూ విధిగా ఆదేశాలను పాటించాలని కోరారు, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) జె ఎస్ సింగ్, ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్, పవర్ మేక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, పి ఈ ఎస్ ప్లాంట్ హెడ్ రమేష్చంద్ర, డీజీఎం (సివిల్) అజాజుల్లా ఖాన్, డీజీఎం (పర్సనల్), అజ్మీరా తుకారం, ఎస్ అండ్ పి సి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

# మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గా మధార్ సాహెబ్..

● మైనారిటీల సంక్షేమమే టీడీపీకి శిరోధార్యం..!

● ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న - ఎమ్మెల్యే జూలకంటి .

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 9.**
మాచర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మధార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇప్పటి వరకు ఉన్న ఇంచార్జ్ చైర్మన్ రాజీనామాతో ఎక్స్అఫిషియో సభ్యుడిగా హజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలోట వైస్ చైర్మన్ గా ఉన్న మధార్ సాహెబ్ ను ఇంచార్జ్ చైర్మన్ గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మధార్ సాహెబ్ ను నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, అధికారులు, స్నేహితులు,బంధువులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

మైనారిటీల సంక్షేమమే శిరోధార్యం..!
మైనారిటీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీకి శిరోధార్యమని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. మాచర్ల మున్సిపాలిటికి ఘన చరిత్ర ఉందని.., గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు ముస్లింలను, ముగ్గురు వైశ్యులను మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నుకున్న ఘనత



తెలుగుదేశానికే దక్కుతోందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ముస్లింల హక్కు కోసం, వారి ఉన్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం ఆలోచిస్తూ ఉంటారని, గతంలో రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి ఎన్డీఏ ప్రభుత్వంలో పునరుద్దరించడం జరిగిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా మధార్ ను చైర్మన్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని.., ఆ క్రమంలోనే ఇచ్చిన మాట కట్టుబడి నేడు చైర్మన్ గా మధార్ కు అవకాశం కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు.

**పాలన గాడిన పడింది - ఎమ్మెల్యే జూలకంటి**
గత వైసీపీ పాలనలో మాచర్ల మున్సిపాలిటీ రూ.12 కోట్ల అప్పుల్లో ఉందని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. గడిచిన పదినెలలో దాదాపు 9 కోట్ల మేరకు అప్పులు



తీర్చి.., రికార్డును బ్రేక్ చేసేలా పాలనను గాడిలో పెట్టారని మున్సిపల్ బాడీని, అధికారులను ఆయన అభినందించారు. ఇంకా రావాల్సిన బకాయిలను తక్షణమే వసూలు చేసి.., మిగిలిన అప్పులు కూడా తీర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలానే మున్సిపాలిటీ పరిధిలో ఆదాయ వనరులు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. పట్టణ పరిధిలో దాదాపు రూ. 3 కోట్లతో పట్టణ రోడ్లను ఆధునీకరిస్తున్నామని.., ఇంకా మిగిలిన రోడ్లకు రూ. 11 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. నగరాన్ని ఆధునీకరించేందుకు అవసరమైన క్లినింగ్ యంత్రాలను కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, అధికారులు, చైర్మన్ మధార్ సాహెబ్ కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా - చందర్లపాడు మండలం :



వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు. చందర్లపాడు మండలం కొనాయపాలెం గ్రామం లో గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కట్టా పెద్దవేంకయ్య గారి కుమార్తె వివాహానికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి హాజరై వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## జనసేన నాయకుల ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 9.**
కట్టమూరి సతీష్ సహకారంతో జనసేన పార్టీ నాయకులు ఉదయం రెండు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీ వేణు బాబు మరియు జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాదరావు పాల్గొని కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. వేసవి తీవ్రత రిత్యా గతంలో నెహ్రూ నగర్ లో జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రం ప్రసాద్ రావు సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మాచర్ల పట్టణంలోని వాసవి లాడ్జి ముందు మరియు రాయవరం జంక్షన్ లో ఒకటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. వేసవి తీవ్రత మరీ ఎక్కువగా ఉండి ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అది జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం వలన ప్రజలందరూ వారి యొక్క సంతోషాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పులి హరి ప్రసాద్, బోస రామాంజనేయులు, గుండెబోయిన సాంబశివరావు, గ గంధం మల్లయ్య , కృష్ణ బాబు , షేక్ అబ్దుల్ షరీఫ్ , లాలా మదీనా, వెండి నాగ శేషయ్య ఫరూక్ గార్లు ఇంకా జనసైనికులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. రాబోయే కాలంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని జనసేన నాయకులు నిర్ణయించడం జరిగినది.

## నూతన టీ స్టాల్ ను ప్రారంభించిన జూలకంటి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 9.**
రెంటచింతల మండల కేంద్రం, గురజాల రోడ్డులో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రంగాచారి నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను ప్రారంభించి, కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ టీ అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి .

# దుక్కిదున్ని, విత్తనాలు జల్లిన ఎమ్మెల్యే జూలకంటి

● దృక్పంథం మారితేనే వ్యవసాయం ఉన్నతి

● ప్రకృతి వ్యవసాయంతోనే ప్రగతి..!

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 9.**
రైతాంగం ప్రకృతి వ్యవసాయంతోనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం రెంటచింతల మండల కేంద్రం, గుంటూరు హైవే పక్కన ఓ వ్యవసాయ క్షేత్రంలో వివిధ వ్యవసాయ అనుబంధం అంశాలపై మండల వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమ్యూనిటీ మేనేజ్డ్ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, కొత్త రకం నువ్వుల పంటల సాగు, మట్టి నమూనాల సేకరణ, రైతులకు తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి.., ప్రభుత్వం అందజేస్తున్న పచ్చిరొట్టెలో 30 రకాల చిరు ధాన్యాలను పొలంలో ఎమ్మెల్యే జూలకంటి స్వయంగా రైతుగా మారి జల్లారు. అనంతరం స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన కల్పించేలా నువ్వులను సైతం పొలంలో అధికారులతో కలిసి జల్లారు. అనంతరం మట్టి సేకరణ పనులు ప్రారంభించి.., రొటేవేటర్ ద్వారా దుక్కి దున్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తుల స్టాల్ ను పరిశీలించి.., రైతులతో ముచ్చటించారు. తన ఇంటికి కావాల్సిన చిరు ధాన్యాలను కొనుగోలు చేశారు. అలాగే అర్హులైన రైతులకు తైవాన్ స్ప్రేయర్లు అందజేశారు.

**దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతి : -**
రైతు దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతంగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి సూచించారు. పంట మార్పిడి విధానం ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారుతోందని చెప్పారు. అధిక మోతాదులో ఫెర్టిసైడ్స్ వాడటం వలన పంట దిగుబడి తగ్గుతోందని, తద్వారా ఏటా రైతాంగం తీవ్ర నష్టాలను చవి చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. సెరికల్చర్, ఆక్వా, ఉద్యానవన, స్వల్పకాలిక పంటలపై రైతులు దృష్టిసారించాలని



కోరారు. వ్యవసాయం భూమిలో ఒకే రకం పంట వేయకుండా మూడు నుంచి నాలుగు రకాల పంటలను విత్తుకుని అధిక లాభాలను పొందాలని వివరించారు.

**ప్రకృతి వ్యవసాయంతోనే ప్రగతి :-**
ప్రకృతి వ్యవసాయంతోనే రైతాంగం ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. సింథటిక్ పురుగు మందులు, రసాయనాలతో కూడిన ఎరువుల వాడకాన్ని రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించి.., ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని కోరారు. దుక్కుల సమయంలోనే మట్టి నమూనాలు సేకరించి, వ్యవసాయశాఖ నిపుణులు సూచనలు మేరకు సహజ సిద్ధమైన ఎరువులను భూమిలో జల్లుకోవాలని సూచించారు. జీవామృతం, కషాయాలు, గో – ఆధారిత వ్యవసాయం వంటి వాటిపై రైతులకు అవగాహన పరిచేలా అధికారులు ప్రత్యేక వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏ.డీ జగధీశ్వరరెడ్డి, తహశీల్దార్ కుమారి మేరి కనకం, ఏ.ఈ బ్రహ్మారెడ్డి, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ వినోద, యూనిట్ ఇంచార్జ వెంకటరెడ్డి, రెంటచింతల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న సివిల్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆర్అండ్బీ పరిధిలోకి

● ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 9.**
రాష్ట్రంలో అనే క కొత్త రహదారి ప్రాజెక్టులను చేపట్టిన రోడ్లు భవనాల శాఖలో సిబ్బంది కొరతను తీర్చాలని సర్కారు నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న సివిల్ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆర్అండ్బీ పరిధిలోకి తీసుకురావాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఆర్అండ్బీలో అసిస్టెంట్ ఇంజనీర్ల(ఏఈల) కొరత తీవ్రంగా ఉంది. కనీసం 304 పోస్టులు తక్షణ అవసరమని సీఎం దృష్టికి ఆర్అండ్బీ తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న 304 మంది ఏఈలను ఆర్అండ్బీ ఉపయోగించుకొనేలా ముఖ్యమంత్రి అనుమతి ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఆర్అండ్బీ శాఖ పనితీరుపై గురువారం



సచివాలయంలో సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం ఆర్అండ్బీకి చేతినిండా పని ఉంది. రూ.860 కోట్లతో రహదారి మరమ్మతులు 97 శాతం పూర్తిచేశారు. కొత్తగా మరో రూ.3200 కోట్లతో రహదారి విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఏఈల కొరత తీవ్రంగా ఉందని సీఎంకు ఆ శాఖ నివేదించింది. సచివాలయాల ఇంజనీరింగ్ సిబ్బందిని ఆర్అండ్బీలో వినియోగించుకోవడం వల్ల క్షేత్రస్థాయి సిబ్బంది కొరత తగ్గుతుందని, ప్రాజెక్టులను వేగంగా చేపట్టవచ్చని సీఎం చెప్పారు. కాగా, రాష్ట్రంలో రహదారి మరమ్మతులు, విస్తరణ, అభివృద్ధి పనుల కోసం ఏటా ఆర్అండ్బీకి 2వేల కోట్ల నిధులివ్వాలని ఆర్అండ్ బీ మంత్రి జనార్ధన్‌రెడ్డి కోరారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి :




● ఎఐటియుసి -సిఐటియు కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

**జనసముద్రం న్యూస్,మే 9, పల్నాడు జిల్లా, నర్సరావుపేట**
ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని ఏఐటీయూసీ భవన్లో 9.5.2025 అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు ఈనెల 20వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సన్నాహకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి శివకుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ సమావేశంలో ఏఐటియుసి %డ% సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. రైతు సంఘ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సిఐటియూసీ నాయకులు శివకుమారి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగునున్న సార్వత్రిక సమ్మెను ఉభయ కార్మిక సంఘాలు మరియు రైతు సంఘాలు ఐక్య కార్యాచరణని రూపొందించుకొని జయప్రదం చేయాలని ఈ లోగా విస్తృతంగా సార్వత్రిక సమ్మెను వివరిస్తూ కరపత్రాలు మైక్ ప్రచారం నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు బ్యాంకులు ఎల్ఐసి మున్సిపాలిటీ ఆర్టీసీ తదితర పబ్లిక్ సెక్టార్ కార్మికులందరూ కూడా సమ్మెలో పాల్గొనే విధంగా ఆయా సంఘ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని కోరారు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక రైతు వ్యతిరేక విధానాలు కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు కోడ్లు గా విభజించి కార్మికుల హక్కులను హరిస్తున్నారని రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయుటకు రైతు చట్టాలు తెచ్చి రైతులకు అన్యాయం చేయ తల పెట్టారని దీనిని గ్రహించిన రైతు సంఘాలు చారిత్రక పోరాటం చేసి తిప్పి కొట్టారని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉభయ కార్మిక సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నామని ఈనెల 17వ తేదీన సమ్మెను విజయవంతం చేయమని మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని, జిల్లావ్యాప్తంగా మైక్ ప్రచారం కరపత్రాల ప్రచారం రెండు రోజులు పాటు 10 నుండి12వ తేదీ వరకు నిర్వహించాలని తీర్మానించడమైనదని కావున ఆయా నియోజకవర్గాలలో ప్రభుత్వ రంగ ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి కార్మికులు ఐక్యంగా పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నారని ప్రభుత్వ విధానాలను నిలువరించాలని కార్మికులపై తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం కార్మికులపైనే కాకుండా రైతులపై వ్యవసాయ రంగంపై కూడా తనకబంధహస్తాలను ప్రయోగించి రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కార్యక్రమాన్ని ఉధృతం చేస్తున్నారని దీనిని గమనించిన కార్మికులు రైతు సంఘాలు ఏకమై కేంద్రానికి వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు రూపొందిస్తున్నారని దానిలో భాగమే ఈనెల 20న జరగనున్న సార్వత్రిక సమ్మె అన్నారు. ఈ సమ్మెను గ్రామీణ ప్రాంతాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో కూడా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి మరియు సిఐటియు సంబంధించిన నాయకులు ఉప్పలపాటి రంగయ్య, %వా%. ప్రసన్నకుమార్, సీలారు సత్యనారాయణ రాజు, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, యాకోబు, జమ్ములమడి వెంకటేశ్వర్లు,AISF నాయకులు గోపికృష్ణ ,సురేష్, హెల్త్ డిపార్ట్మెంట్ సురేష్, సాగర్,విజయలక్ష్మి ,అశోక్ తదితరులు పాల్గొన్నారు. 17వ తేదీన సమ్మెను విజయవంతం చేయాలని మోటార్ సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలని, రెండు రోజులు మైక్ ప్రచారం నిర్వహించాలని కార్మికులు పబ్లిక్ రంగ సంస్థల ప్రాంతాలలో కరపత్రాల ప్రచారం చేయాలని నిర్ణయించారు. సమ్మెను జయప్రదం చేయవలెను.

# వీర జవాన్‌కు సిపిఎం నాయకుల నివాళి



**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు (మే09)**
కాశ్మీర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో గోరంట్ల మండలం కల్లి తాండకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ ప్రాణత్యాగం చేశారు. ఈ మేరకు వీర జవాన్ కు మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్, వెంకటేష్, గ్లోబల్ కంప్యూటర్ సంస్థ నాగేంద్ర, విద్యార్థులు నివాళులు అర్పించారు. బాల్యం సోమందేపల్లి మండలం నాగినాయని చెరువు తాండాలో గడిపిన మురళి,విజ్ఞాన్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. రేపు పార్థివదేహం స్వగ్రామానికి రానుంది.

# అమరవీరుడి కి సంతాపం తెలియజేసిన అక్కయ్య బుట్టి ,మాల ఐక్య వేదిక.

**పల్నాడు బ్యూరో జనసముద్రంన్యూస్, మే 9.**



జమ్మూకాశ్మీర్ లోని యుద్ధభూమిలో భారత దేశ రక్షణలో మన ఆంధ్రప్రదేశ్, సత్యసాయి జిల్లా,పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందటం ఎంతో బాధించింది. భారత దేశ రక్షణలో వీరమరణం పొందిన అమరవీరుడికి సంతాపం తెలియచేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. వీర సైనికా... అందుకో మా వందనం!!

# వీర జవాన్ మురళీ కుటుంబానికి అండగా ఉంటాం...

(జనసముద్రం న్యూస్ చిలమత్తూరు మే09)
లి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జవాన్ తల్లిదండ్రులకు పరామర్శ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ బంధువులు భావోద్వేగానికి గురైన కంటతడిపెట్టి మంత్రి సవిత సొంతంగా రూ.5 లక్షల అందజేత గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మయుద్ధంలో మనదే గెలుపు : మంత్రి సవిత వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గోరంట్ల మండల కేంద్రంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులను మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి



మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుంటామన్నారు. మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతంటా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు

ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ.5 లక్షలు చెక్కు ను అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ

మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళులర్పించారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పుట్టపర్తి విమానాశ్రమ నందు ఘన స్వాగతం



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 09:-
జిల్లాలో ఒక్కరోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడ అధికారులు అనధికారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.ఘన స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ,రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్, మంత్రి టీజీ భరత్, హిందూపురం ఎంపీ పార్థసారథి,స్థానిక ఎమ్మెల్యేలు పుట్టపర్తి పల్లె సింధూర రెడ్డి,మడకశిర ఎమ్మెస్ రాజు,కదిరి కందికుంట వెంకటప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పే స్వామి,మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ బాబు,జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ఎస్పి వి రత్న,ఆర్డీవో సువర్ణ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంజనప్ప,వివిధ పార్టీ నాయకులు,ఇతర ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక హెలికాప్టర్ అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యాగంటి మల్లికార్జున రావు,



జనసముద్రం న్యూస్, మే 9 , మాచర్ల:
గుంటూరు పట్టణంలో బండ్లమూడి గార్డెన్ నందు జరిగిన ముప్పన వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ మహోత్సవంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు పాల్గొని నూతన వధూవరులైన అఖిల్ గోపీనాథ్, లావణ్య ని ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..



దామరచర్ల మండలం.మే 9.(జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నేనావత్ కోటియా నాయక్ కుమార్తె వివాహం మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్ క్రాస్ రోడ్ లో గల శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది,ఇట్టి వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి కలిసి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట దుర్గంపూడి నారాయణరెడ్డి ,ఖైరం సంపత్,ఎండి. యూసుఫ్,కుందూరు వీరకోటిరెడ్డి, కుర్ర సేవ్య నాయక్,దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, పడిగేపాటి సైదిరెడ్డి,పలసాని రాంరెడ్డి,రవీందర్ నాయక్, కిషన్,లక్ష్మి కాంతం గుప్తా,రామకోటి,హనీమి రెడ్డి,మేగ్య,శ్రీను తదితరులు ఉన్నారు.

## కారంపూడి టౌన్ టీడీపీ నూతన అధ్యక్షుడుగా బొమ్మిన



జనసముద్రంన్యూస్, మే 9, కారంపూడి
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ నూతన టీడీపీ అధ్యక్షుడిగా బొమ్మిన శేషగిరిరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చింతలపూడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ -జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు తనిఖీ నిర్వహించినారు





- **ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఈరోజు అనగా 09.05.2025 వ తేది నాడు చింతలపూడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌ను పరిశీలించారు.**

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 9
ఈ సందర్భంగా చింతలపూడి పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు "స్వచ్ఛంద ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర" కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న అన్ని రికార్డులను సమీక్షించి, పరిపాలనా విధానాలను మెరుగుపరిచేలా మార్గదర్శకాలు అందించారు. మండల పరిధిలోని ప్రతి గ్రామ సమస్యలను అధికారుల ద్వారా వివరంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చిన్న సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులే పరిష్కారం చేసేందుకు ముందడుగు వేస్తే, భవిష్యత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉంటుంది అని స్పష్టం చేశారు. మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ ద్వారా నేరాలను గుర్తించి, ట్రాఫిక్ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి. హైస్కూల్, కాలేజీలు, రద్దీ ప్రదేశాలలో "శక్తి యాప్" పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. మహిళలు బాలికలు ఈ యాప్ ఉపయోగించడం ద్వారా సురక్షితంగా ఉండేలా వారిలో విశ్వాసం పెంపొందించాలి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకొని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలి. అధికారులు సమిష్టిగా పనిచేస్తూ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. డ్రోన్ పర్యవేక్షణ ద్వారా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలకు సీసీటీవీల వినియోగంపై అవగాహన కల్పించి, స్టేషన్ల పరిధిలోని వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లు, రహదారులు, ప్రజా ప్రదేశాల్లో సీసీటీవీ ఏర్పాటు చేయడం వల్ల దర్యాప్తుకు ఎంతగా ఉపయోగపడుతుందో తెలియజేయాలి. ఈ తనిఖీ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు అందించి, శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం అంశాల్లో మరింత ప్రభావవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆపరేషన్ సింధూరం పురస్కరించుకుని ఎటువంటి అష్త్వ ప్రచారాలు, కాకుండా చూడాలని, అన్ని ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలన చేయాలని కొత్త వ్యక్తుల కథలు పై నిఘా ఉంచాలని వాట్సప్ ద్వారా జరిగే ప్రచారాలపై ఏదైనా అనుమానాస్పద ప్రచారాలు జరిగితే వాటిపై వాటి యొక్క అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకుంటామని ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైన సమయంలో ప్రజలు వారి యొక్క ప్రాణాన్ని ఎలా సంరక్షించుకోవాలనే విషయాలపై మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ చింతలపూడి ఎస్సై కుటుంబరావు మరియు పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలపూడి పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ సింగ్ ఐపీఎస్ వారు ఈ మెగా రక్తదాన శిబిరంలో ప్రజలు చాలా ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క రక్తాన్ని దానం చేసిన దానిపై ప్రజలను అభినందించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో మేలని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఆపద సమయంలో ఉన్నటువంటి ప్రజలకు పునర్జన్మ ప్రసాదించిన వారు అవుతారని ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ప్రోత్సహించాలని తల సేమియా వ్యాధిగ్రస్తులు నిత్యం వారి యొక్క రక్తం తగ్గిపోవడం వలన మీరిచ్చే రక్తమే వారికి ప్రాణాలను నిలబడదని గ్రహించాలని తెలియజేసిన జిల్లా ఎస్పీ.

## ధనుంజయ రెడ్డి నివాసంలో పోలీసులు సోదాలు చేయడం దారుణం



జనసముద్రంన్యూస్, మే 9, మాచర్ల
సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసంలో అక్రమంగా పోలీసుల చొరబడి సోదాలు చేయడం దారుణమని, ఇది ఒక రకంగా ప్రజాస్వామ్యాన్ని, పత్రికా రంగాన్ని అవమానపరచడమేనని, పత్రికస్వేచ్ఛను హరిస్తున్నా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం ఉదయం 11 గంటలకు రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీవో కి వినతి పత్రం , నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ నిరసన కార్యక్రమం లో పల్నాడు జిల్లా సీపిఐ కార్యదర్శి షేక్ హుస్సేన్, మాచర్ల ,గురజాల నియోజకవర్గం పరిధిలోని రిపోర్టర్ లు అందరూ హాజరయ్యారు.

## పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో అమరుడైన తెలుగు జవాన్ మురళీనాయక్ కు మా జోహార్లు.



- **పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కామెంట్స్..**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్ మే 09:-
పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్దంలో సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజవర్గం గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండా కు చెందిన 2022 లో అగ్నివీర్ జవాన్ గా చేరిన మురళీ నాయక్ ఈరోజు దేశ రక్షంలో వీర మరణం పొందడం తీవ్ర వేదనను కలిగించినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. భారత్,పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజామున జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్దంలో మన వీర జవాన్ ఏపి రాష్ట్రానికి చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు భారతీయులందరి తరపున,పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి తల్లితండ్రులకు ఎమ్మెల్యే సెల్యూట్ చేశారు.మృతి చెందిన సైనికుడి మురళీ తల్లిదండ్రులకు యావత్ భారత ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.ఆ కుటుంబానికి ఏపి ప్రభుత్వం అండగా ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కూడా ఫోన్ ద్వారా మాట్లాడి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.భారతీయులు ప్రతి ఒక్కరు ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# పల్నాడు జిల్లా పోలీస్

- **వెల్దుర్తి మండలం ఫ్యాక్షన్ గ్రామం అయిన KP గూడెం(కొత్తపుల్లా రెడ్డి గూడెం) నందు కార్డెన్ సెర్చ్ ...**

జనసముద్రం న్యూ,స్ మాచర్ల, మే,9:
ఈ రోజు తెల్లవారుజామున పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం గూడెం(కొత్తపుల్లారెడ్డి గూడెం) గ్రామం నందు ఫ్యాక్షన్ గ్రామ నేపథ్యంలో కార్డెన్ %ఽ% సెర్చ్ నిర్వహించిన పోలీసులు... గురజాల ఇంచార్జి డి.ఎస్.పి అయిన సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు గారి ఆధ్వర్యంలో గురజాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల లోని సిబ్బందితో కలిసి వెల్దుర్తి మండలం గూడెం లో ఈరోజు ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు...



ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువీకరణ లేని 25 మోటార్ సైకిల్లు,06 కత్తులు, 08 గొడ్డళ్లు, 12 గడ్డ పలుగులు, 02 బరిసలను పోలీసులు గుర్తించారు ... గూడెం గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా శ్రీ ఎస్పీ గారి ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకల

## జవాన్ సందీప్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

## జవాన్ సందీప్ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటాం:-మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.09) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ కు చెందిన ముద్దు బిడ్డ సిఆర్పిఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ ఛత్తీస్ ఘడ్ లో నక్సలైట్లు పేల్చిన ల్యాండ్ మైన్ కాల్పుల్లో వీర మరణం పొందినారు.శుక్రవారం రోజున రాష్ట్ర ఐటి,పరిశ్రమ,వాణిజ్యం,శాసనసభ వ్యవహారాల మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి సిఆర్పిఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జవాన్ తిక్క సందీప్ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని వారి కుటుంబంలో తన సతీమణికి ఉద్యోగము తనకు ఇప్పటివరకు రావాల్సిన జీతంతో సహా వారి కుటుంబంలో తన తమ్మునికి ఉద్యోగం 300 గజాల





స్థలము అతనికి ప్రభుత్వం ద్వారా రావలసిన సహకారాన్ని తప్పనిసరిగా అందజేస్తామని సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు,ఏసిపి చక్రపాణి,ఘట్కేసర్ సిఐ పరశు రాం,మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్,బొక్క విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు,జవాన్ తిక్క సందీప్ అభిమానులు,కుటుంబ సభ్యులు,కాలనీవాసులు వేలాది మంది పాల్గొని ఘన నివాళులర్పించి తిక్క సందీప్ అంతిమయాత్ర ఘట్కేసర్ అంబేద్కర్ నగర్ కాలనీ మున్సిపల్ ఆఫీస్ బస్టాండ్ ప్రధాన రహదారి గుండా చిట్టేరు కుంట స్మశాన వాటిక వరకు కొనసాగింది.అభిమానులు పెద్ద సంఖ్యలో సందీప్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జాతీయ పతాకాలను చూపిస్తూ భారత్ మాతాకీ జై అని సందీప్ అమర్హై అంటూ నినాదాలు చేశారు.

## గాయపడిన వృద్ధురాలకు సహాయం అందించి.. మానవత్వం చాటుకున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మే.09.**

రోడ్డు ప్రమాద బాధితురాలినీ తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు...

ఆస్పత్రికి వెళ్లి ప్రమాద బాధిత వృద్ధురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే రాము

రోడ్డు ప్రమాద బాధిత వృద్ధురాలిని తన వాహనం ద్వారా ఆసుపత్రికి పంపించి... వేగంగా వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకొని గుడివాడ ఎమ్మెల్యేవెనిగండ్లరాముమానవత్వం చాటుకున్నారు.

గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో వాహనంపై ఉన్న నందివాడ మండలం పెద్దలింగాల గ్రామానికి చెందిన అచ్చమ్మ అనే వృద్ధురాలు కింద పడిపోయి, గాయాలతో బాధపడుతుంది. గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో ట్రాక్టర్ ప్రమాద బాధితులను పరామర్శించేందుకు అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ప్రమాదాన్ని చూసి, గాయపడిన వృద్ధురాలు పరిస్థితిని గమనించి తన వ్యక్తిగత సిబ్బందిని అప్రమత్తం చేశారు.





ఎమ్మెల్యే ఆదేశాలతో హుటాహుటిన వృద్ధురాలు అచ్చమ్మను ఆయన కారులో గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద బాధితురాలికి వేగంగా సహాయం అందేలా ఎమ్మెల్యే రాముఆసుపత్రిడాక్టర్లకుఫోన్‌చేసిచర్యలుతీసుకున్నారు.విన్నకోట పర్యటన ముగించుకున్న అనంతరం గుడివాడలోని ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న వృద్ధురాలు అచ్చమ్మను ఎమ్మెల్యే రాము పరామర్శించారు.వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

వృద్ధురాలు ప్రాణాలు కాపాడేందుకు ఎమ్మెల్యే రాము చేసిన సహకారానికి అచ్చమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అంబులెన్స్ వచ్చేవరకు వేచి ఉంటే కొంత ఆలస్యం అయ్యి అచ్చమ్మ పరిస్థితి మరింత విషయం అయ్యేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.అడక్కుండానే సహాయం అందించిన ఎమ్మెల్యేకు అచ్చమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. అచ్చమ్మకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- 29 వ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే రాము.
- అధికారులతో కలిసి సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే.
- క్షేత్రస్థాయి పర్యటనల్లో గుర్తించిన సమస్యలు... గంటల వ్యవధిలోనే పరిష్కారం
- ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యత...

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.09.**

ప్రజాసమస్యలుతెలుసుకొనివాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.

గుడివాడ పట్టణం 29వ వార్డులో ఎమ్మెల్యే రాము ప్రజాదర్బార్‌కార్యక్రమాన్నిశుక్రవారంనిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ ఇతర అధికారులు, కూటమి నేతలతో కలిసి... సచివాలయంలో ప్రజల నుండి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము స్వీకరించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే రాము తక్షణమే పరిష్కరించారు... ఆర్థికపరమైన సమస్యలను త్వరగతినే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.





**అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.....**

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నానన్నారు. ఇటీవల వచ్చిన వర్షాలకు పలు వార్డులో డ్రైనేజీల సమస్యలను గుర్తించామని, సమస్యల తాత్కాలిక పరిష్కారానికి గంటల వ్యవధిలోనే చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, ఈ మేరకు నిధులు సాధించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబశివరావు,పొలాసి ఉమా, సొంటి రామకృష్ణ, కంచనపల్లి సుబ్రమణ్యం ,సీతారాం, నాగరాజు, రామదేని వేణు, ఆదినారాయణ, సుభాషిని.... పురపాలక సంఘ డిఈ వరప్రసాద్, ఏఈ లు రఫీ, బాల శివాజీ సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డీమార్ట్ లో వియోగదారులకు అవగాహన కల్పిస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు

### తూనికలు కొలతల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారులకు, వర్తకులకు అవగాహన సదస్సు .

**పల్నాడు బ్యూరో జనసముద్రంన్యూస్ మే 09.**

తూనికలు కొలతలు శాఖ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు డీమార్ట్ లో వినియోగదారులకు మరియు వర్తకులకు లీగల్ మెట్రోలజీ అధికారులు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా ఇన్స్పెక్టర్ డి.శివశంకర్ మాట్లాడుతూ వినియోగదారులు నిత్యవసర సరుకులు కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన తూకం ప్రకారం విక్రయించాలని, అందుకు వాడే కాటాలను ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ వారి స్టాంపింగ్ కు పంపించి తప్పనిసరిగా రసీదు పొందాలని తెలిపారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ డీమార్ట్ సిబ్బంది వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారిపై దురుసుగా ప్రవర్తించరాదని తెలిపారు. అలాగే వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన తూకం అడిగే హక్కు వినియోగదారునికి ఉందని, తూకాలలో తక్కువ గనక ఉంటే నేషనల్





కన్స్యూమర్స్ హెల్ప్ లైన్ నంబర్ 1915 కి లేదా సంబంధిత అధికారులకు లేదా వినియోగదాల సంఘ ప్రతినిధులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే ప్యాక్ చేసిన వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటి పై ప్యాకెడ్ కమెడిటీస్ రూల్స్ ప్రకారం ముద్రలు సక్రమంగా వున్నది లేనిది, తయారీ తేదీ, గడువు ముగియు తేదీ, తయారీదారుని పూర్తి చిరునామా, కస్టమర్ కేర్ నంబర్, ఎం.ఆర్.పి. మొదలగునవి సక్రమంగా ముంద్రించినది లేనిది తనిఖీ చేసి కొనుగోలు చేయాలన్నారు. బస్తాలు కొనుగోలు చేయనప్పుడు బస్తాపై ముద్రించి వున్న బరువుతో సరిపోతుందో లేదో తనిఖీ చేయాలన్నారు. తూనికలలో తేడా వున్న 1915 కి గాని, సంబంధిత అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యనిర్వహణా కార్యదర్శి కే.కిరణ్ కుమార్, డీమార్ట్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులను సన్మానించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**దామరచర్ల మండలం.మే 9.(జనసముద్రం న్యూస్):**



విద్యతో సమాజంలో వెలకట్టలేని గౌరవ మర్యాదలు పొందగలుగుతారని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు,మండల కేంద్రంలోని బొత్తలపాలెం మోడల్ స్కూల్ మరియు కళాశాల విద్యార్థిని,విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం సంతోషకరంగా ఉందని అన్నారు,ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఘనంగా శాలువాలతో సన్మానించారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు బైపిసి ద్వితీయ సంవత్సరంలో జటావత్ రాజేశ్వరి 912/1000,బైపీసీ ప్రథమ సంవత్సరంలో పోలేపల్లి సౌశీల్యా రాణి 433/440,అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అలాగే పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు జాల విష్ణు 507/600,జాల విశాల్ 505/600 మార్కులతో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం సంతోషకరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం విద్యా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అనేకమైనటువంటి సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలకు కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలల లోనే నాణ్యమైన విద్యను విద్యార్థులు పొందగలరని అన్నారు,ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు,ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందానికి అభినందలను తెలిపారు.ఇట్టి కార్యక్రమాల్లో మండల తాజా మాజీ ఎంపీపీ నందిని రవితేజ మరి ఉపాధ్యాయులు భాస్కర్,రాజు,రాము,శ్రీను నాయక్, హుస్సేన్, బాబ్ల, యాదగిరి, కవిత,దుర్గ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే తల్లిదండ్రులు వివాహం చేయాలి: ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతమ్మ







**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 9**

బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే తల్లిదండ్రులు వివాహం చేయాలని సిడిపిఓ పద్మావతమ్మ లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల సెక్టార్ ఎం ఈడిగ పల్లెనందుకిషోరీ వికాసం కార్యక్రమంలో తెలియజేశారు

సిడిపిఓ పద్మావతమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపల ఆడ పిల్లలకు వివాహం చేయడం వలన మానసిక పరివర్తన ఉండదు చిన్న వయసులోనే గర్భం దాల్చడం లో శరీరం సహకరించక గర్భస్రావం జరిగే ప్రమాదాలు కూడా ఉంటాయి ఒకవేళ గర్భం దాల్చిన పరిణతి చెందిన పిల్లలు పుట్టరు బాల్య వివాహాలు చేయడం చట్టారీత్యా నేరం ఎక్కడైనా మన చుట్టుపక్కల ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరుగుతుంటే మన బాధ్యతగా మన దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియజేయడం లేదా 100కు ఫోన్ చేయడం చేయాలి లేదా ఐసిడిఎస్ అధికారులకు తెలియజేయాలి ఇలా తెలియజేసి వాళ్ళ పెళ్లి ని ఆపించడం వలన ఒకరి జీవితాన్ని కాపాడిన వాళ్ళం అవుతాము కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గర్భం దాల్చిన బాలికలు మాతా శిశు మరణాలు కూడా చూస్తూ ఉంటాము అందువలన దయవుంచి ఎవరు కూడా బాలికలకు వివాహాలు చేయమాకండి అని తెలియజేశారు

కిషోరీ వికాసం అనే కార్యక్రమం బాలికలు 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వరకు వారి శరీరాల్లో వచ్చే మార్పులు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు వాళ్లు తీసుకోవాల్సిన ఆహార నియమాల గురించి అంగన్వాడీ వర్కర్లు కానీ ఆశా వర్కర్లు కానీ, ఏఎన్ఎంలు తెలియజేస్తారు అని ఆమె తెలిపారు కిషోరి వికాసం కార్యక్రమంలో ఊరి ప్రజలు, కిషోరి బాలికలతో ఐసిడిఎస్ అధికారులు అందరూ కలసి ప్రతిజ్ఞ చేయించారు, అలాగే అందరికీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ,, సిపిఓ, రవికుమార్ సూపర్వైజర్స్ తులసమ్మ, లక్ష్మి, ఏఎన్ఎం రాజమ్మ, విజయ, మహిళా పోలీస్ నందిని, అంగన్వాడీ వర్కర్లు రుక్మిణి శ్రీవాణి,లక్ష్మీ ప్రసన్న,పవనకుమారి మౌనిక,సుభాషిని,వరలక్ష్మి, ఊరి ప్రజలు కిషోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు

## మాచర్ల పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రెండు నూతన చలివేంద్రాలు ప్రారంభం: నక్షత్రపు ప్రసాదరావు.






**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఏప్రిల్ 09.**

ది.09.05.2025, శుక్రవారం ఉదయం 9 గంటలకు, మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోనీ వాసవి లాడ్జి ముందు ఒక చలివేంద్రం, మరియు రాయవరం జంక్షన్ ప్రాంతంలో మరో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో, కట్టమూరీ సతీష్ సహకారంతో రెండు చలివేంద్రాలు మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబుచే ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్షత్రపు ప్రసాదరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ఆయా పనుల నిమిత్తము వేలాదిమంది మాచర్లకు రాకపోకలు సాగిస్తుంటారు. దీని దృష్టిలో పెట్టుకుని ప్రధాన కోడళ్ళలో చలివేంద్రం ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ, మాచర్ల పట్టణానికి వచ్చి వెళ్లే వారికి వేసవికాలంలో వేడి వల్ల దాహం వేస్తుంది, కనుక వారి దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఇలాంటి మంచి పనులకు సహకరిస్తున్నప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు, ఈకార్యక్రమంలోసమన్వయకర్తబూసారామాంజనేయులు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు గంధం మల్లయ్య, కారంపూడి మండల అధ్యక్షుడు కృష్ణ బాబు, మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు, మాచర్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ షరీఫ్ దుర్గి గ్రామ నాయకులు,జనసైనికులు పాల్గొన్నారు

## కొత్త పుల్లారెడ్డి గూడెంలో నవోదయం 2.0 కార్యక్రమం



**జనసముద్రం న్యూస్, మే 9, వెల్దుర్తి :**

గుంటూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూచనల మేరకు మరియు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా 09.05.2025 అనగా శుక్రవారం గుంటూరులోని ఇఎన్ఎస్ టిఎఫ్ బృందం, ఇఎస్ టిఎఫ్ బృందం, నరసరావుపేట, ఎస్ఎచ్ఓ మాచర్ల బృందం, ఎస్ఎచ్ఓ గురజాల బృందం, ఎస్ఎచ్ఓ పిడుగురాళ్ల బృందం, ఎస్ఎచ్ఓ సత్తెనపల్లి బృందం, ఎస్ఎచ్ఓ ఈపూరు బృందం మరియు డిఎస్పీ పర్యవేక్షణలో గురజాల సబ్ డివిజన్‌లోని పోలీసు సిఐలు మరియు ఎస్ ఐలు క్యాసో నిర్వహించి వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డి గూడెంలో పాత నేరస్థులు మరియు అనుమానితులైన వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు, మరియు ఎటువంటి నేర వివరాలు కనుగొనబడలేదు. ఐడి మద్యం తయారీ ప్రదేశాలను తెలుసుకోవడానికి అటవీ ప్రాంతంపై మరింత డ్రోన్‌ను ఎగురవేశారు, ఏమీ కనుగొనబడలేదు. ఇంకా డిపీఇఓ, పల్నాడు బృందాలతో కలిసి వెల్దుర్తి మండలం మొరసపెంట గ్రామంలో పాత నేరస్థులు/అనుమానిత వ్యక్తుల ఇళ్లలో సోదాలు నిర్వహించగా, ఎటువంటి నేర వివరాలు కనుగొనబడలేదు అని మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## వీర జవాన్ మురళి నాయక్ మృతి భాదాకరం జయరాం భాజపా ఆర్టీఐ జిల్లా కన్వీనర్



**జనసముద్రం న్యూస్,మే 09:-**
నంబుల పూలకుంట మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామం నందు గ్రా మస్తులతో కలసి భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు కన్వీనర్ జయరాములు దేశ రక్షణలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ శ్రీ సత్యసాయి జిల్లా,గోరంట్ల మండలానికి చెందిన వీర జవాన్ భరత మాత ముద్దు బిడ్డ మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించటం జరిగింది.ఆ తరువాత జయరాం మాట్లాడుతూ ఇండియా,పాకిస్తాన్ మధ్య యుద్ధం సందర్భంగా పోరాటంలో తుదిశ్వాస కోల్పోవడం విషాదకరం.దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళు లు.ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను భారతదేశ మంతా మిమ్మల్ని ఎప్పటికీ మరువదని మీరు చేసినటువంటి త్యాగాలను భారతజాతి ప్రజలు మరవలేరు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం వీర జవాన్ కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రి సవితమ్మ,అలాగే భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, ప్రత్యేకించి వీర జవాన్ ఇంటికి చేరుకొని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి తో ఫోన్ ద్వారా మాట్లాడించి ఓదార్చడం జరిగింది.

## మదర్ సాహెబ్ కు అభినందనలు తెలిపిన యాగంటి మల్లికార్జునరావు



**జనసముద్రంన్యూస్, మే 9, మాచర్ల:**
పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ ఇంచార్జ్ చైర్మన్ గా షేక్ మధార్ సాహెబ్ ను కౌన్సిల్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మదర్ సాహెబ్ ను మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు కలిసి అభినందనలు తెలియజేశారు.

## (పెడన నియోజకవర్గం లో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజలు, పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్)



**(జనసముద్రం న్యూస్ పెడన)మే9**
పెడన నియోజకవర్గ గూడూరు మండలం టిడిపి కార్యాలయంలో ప్రజలు, అధికారులు నాయకుల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిశ్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.
ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అలాగే పెడన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యం. అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. దీని వలన మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైట్లు, మంచినీటి సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి,అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తాను అన్నారు.

## (అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం. పెడన ఎమ్మెల్యే కాగిత)



**(జనసముద్రం న్యూస్ పెడన)మే9**
అన్నదాతలకుకష్టంతగ్గించేందుకు చేపట్టిన వ్యవసాయం యాంత్రీకరణ పథకం ద్వారా గూడూరు రైతులకు వ్యవసాయపనిముట్లుఅందించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్.
ఇందులో భాగంగా గూడూరు మండలంలో రైతులకు పవర్ స్ప్రేయర్లు, దమ్ము సోట్లు, రోటవేటర్స్ పంపిణీ చేశారు.

## నియోజకవర్గ సమీక్ష సమావేశం లో ఎంపీ లావు , ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 9.**
వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులోని “వై” కన్వెన్షన్ హాల్లో వినుకొండ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో శుక్రవారం నియోజకవర్గ సమీక్ష సమావేశం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పాల్గొన్నారు.
సమావేశంలో వివిధ శాఖల అధికారుల పనితీరుపై సమీక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి, పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారాలు, అభివృద్ధి ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు , అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు , జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, నియోజకవర్గ, మండలాల అధికారులు పాల్గొన్నారు.

## పిసిరిమామిడి ఆయా నియమాకంపై అవకతవకాలు జరిగిందని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదు



**అల్లూరిజిల్లా పాడేరు ఇంచార్జి.జన సముద్రం న్యూస్, తేది 9**
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి పిసిరి మామిడి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడి ఆయా మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టు కాళీ భర్తీ విషయంపై అవకతవకాలు జరగాయని వంతల అప్పలమ్మ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. దీంతో సబ్ కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అప్పలమ్మ విలేకరులతో మాట్లాడుతూ చింతాపల్లి ఐసిడిఎస్ పిఓ సూపర్వైజర్ మా దగ్గర ఉన్న సర్టిఫికెట్లను పరిశీలించకుండానే పదవ తరగతి వర్జినల్ సర్టిఫికెట్ లేదని అంగీకార పత్రం ఇచ్చారని ఆరోజు మా సర్టిఫికెట్లను తీసుకెళ్లినప్పటికీ సర్టిఫికెట్లు ఏమి తీసుకోకుండా చూడకుండా లేవని చెప్పడం ఎంతవరకు సమంజసంమని, అంగీకార పత్రం కూడా మా ఇంటి వద్దకు తీసుకొచ్చి అధికారులు ఇచ్చారని దీంతో మేము కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో మరల మీరు అప్లై చేసుకోవాలని చెప్పి ఇంటర్వ్యూ కాల్ లెటర్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనాప్పటికీ పిసిరి మామిడి ఆయా పోస్టు నియామకంలో అవకతవకలు జరిగింది కాబట్టి మరల ఇంటర్వ్యూ నిర్వహించి ఎవరు అర్హులో వారికి ఆ పోస్టు ఇవ్వాలని వారు విలేకరుల ముందు బోరున విలపించారు. అలాగే ఈ అవకతవకలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతు పిసిరి మామిడి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడీ ఆయా పోస్ట్ నియామక అవకతవకలపై ఎంక్వయిరీ చేసి సరి చేస్తామన్నారని ఆమె అన్నారు.

## రాజకీయాలకు అతీతంగా నివాళులు అర్పించిన ప్రముఖ నాయకులు



**మంగంపేట జనసముద్రం న్యూస్, మే 09**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి మంగంపేట చౌడవరం ఘాట్ వద్ద కామ్రేడ్ మంగంపేట మాజీ సర్పంచ్ సౌడవరం శంకరయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల వారు ఏఐటియుసి నాయకులు సీ. పి. ఐ, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు మరియు ఏపిఎండిసి విశ్రాంత ఉద్యోగులు మరియు ఉద్యోగ సంఘాలు ఏపిఎండిసి యూనియన్ సంఘాలు
మంగంపేట మాజీ సర్పంచ్ షాడవరం శంకరయ్య రెండోవ వర్ధంతి సందర్భంగా ప్రముఖులు ఆయన సమాధి దగ్గర నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మినుకు .సుధాకర్, గ్రామ పెద్దలు పారిశ్రామికవేత్త గుత్తి రెడ్డి. హరినాథ్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ సభ్యులుగా పనిచేశారని మంగంపేట గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశారని ఆయన తెలిపారు. ఆయన హయాంలో కార్మిక సంఘం ఏర్పాటు చేసి ఎన్నో పోరాటాలు చేశారని ఏపీఎండిసి పనిచేస్తున్న కార్మికులకు అండగా నిలిచాడని ఆయన చేసిన సేవలు మరువలేనివి ఆయన తెలిపారు. గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు ఆయన సమాధికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు పారిశ్రామికవేత్త గునిపాటి చెన్న రాయుడు, గల్లా చలపతి, అనుములగుండం చంద్రమోహన్ సిపిఐ రాష్ట్ర నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్, రాధాకృష్ణ, పండుగోలమణి,షాడవరంజయశంకర్,షోడవరంకిర ణ్కుమార్,షోడవరంనాగేంద్రబాబు, సుబ్బ నరసయ్య, పోరాట కమిటీ సభ్యులు వెంకటేష్, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం.




**జనసముద్రం న్యూస్ మే 9 పుల్లలచెరువు.**
రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కిశోర వికాసం. వేసవి శిక్షణా కార్యక్రమం ను పుల్లలచెరువు Sc2 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐ సి డి ఎస్ పుల్లలచెరువు సెక్టార్ సూపర్వైజర్ శివలక్ష్మి ప్రారంభించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ శివలక్ష్మి, మండల తహసిల్దార్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బడిలో చదువుతున్న చదువు మానేసిన 11 నుంచి!8 సంవత్సరాల బాల బాలికలకు లైంగిక విద్య గురించి, బాలల హక్కులు రక్షణ చట్టం గురించి, ఉన్నత విద్య నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం, సాధికారత, ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు, శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి, లింగ వివక్షత పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఆడపిల్లలు మధ్యలో చదువు ఆగి పోకూడదని, వారు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి, జిల్లా ఐ టి సి ప్రదమ్ కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు, వీఆర్వో వసుంధర దేవి, అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవం ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి.



**జనసముద్రం న్యూస్ మే 9 పుల్లలచెరువు.**
మండలంలోని పుల్లల చెరువు సెక్టార్ లో గల అంగన్వాడి కేంద్రాలలో పాఠశాల సంసిద్ధత ఉత్సవాలను మండల తహసిల్దార్ కే వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి, వీఆర్వో వసుంధర దేవి, జిల్లా ప్రదమ్ కోఆర్డినేటర్ వెంకట్రావు తో కలిసి ప్రారంభించారు.
ఊరంతా ర్యాలీ నిర్వహించి, తల్లిదండ్రులు, గ్రామస్తులందరికీ ఆహ్వాన పత్రికల ద్వారా కార్యక్రమానికి ఆహ్వానం అందజేయడం జరిగింది. పాఠశాల సంసిద్ధత ఉత్సవంలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన పిల్లలు తమ తల్లిదండ్రుల సమక్షంలో రిజిస్ట్రేషన్ స్టాల్ వద్ద నమో చేయడం జరిగింది. అనంతరం సమగ్ర అభివృద్ధి స్థాల్ వద్ద వారి అభ్యసన నైపుణ్యాలను పరిశీలించి, కౌన్సిలింగ్ ద్వారా తల్లిదండ్రులకు, పిల్లల బలాల మెరుగు పరచవలసిన అంశాలపై అవగాహన కల్పించారు జిల్లా ఐ టి సి ప్రదమ్ కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలు జూన్ 12న ప్రథమ తరగతిలో చేరేలోపు ఎటువంటి అభ్యాసంపై దృష్టి పెట్టాలి అన్న విషయాన్ని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.5 సంవత్సరాలు పూర్తి చేసిన చిన్నారులందరికీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారిని సర్టిఫికెట్ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి, వీఆర్వో వసుంధర దేవి జిల్లా ఐ టి సి ప్రదమ్ కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామం అయిన కొత్తపుల్లా రెడ్డి గూడెం నందు కార్డెన్ సెర్చ్



**జనసముద్రంన్యూస్, మే 9, వెల్దుర్తి మండలం**
9.5.2025 అనగా శుక్రవారం తెల్లవారుజామున పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం కెపి గూడెం(కొత్తపుల్లారెడ్డి గూడెం) గ్రామం నందు ఫ్యాక్షన్ గ్రామ నేపథ్యంలో కార్డెన్ & సెర్చ్ పోలీసులు నిర్వహించారు.
గురజాల ఇంచార్జి డి.ఎస్.పి అయిన సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు ఆధ్వర్యంలో గురజాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల లోని సిబ్బందితో కలిసి వెల్దుర్తి మండలంలోని కెపి గూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.
ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువీకరణ లేని 25 మోటార్ సైకిల్లు,06 కత్తులు, 08 గొడ్డళు ,, 12 గడ్డ పలుగులు, 02 బరిసలను పోలీసులు గుర్తించారు .
కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా శ్రీ ఎస్పీ గారి ఆదేశాల మేరకు కార్డెన్ & సెర్చ్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తున్నట్లు డిఎస్పీ హనుమంతరావు గారు తెలిపారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం లో డీఎస్పీ హనుమంతరావు, మాచర్ల రూరల్ సిఐ నఫీజ్ భాషా, కారంపూడి సి.ఐ టి.వి.శ్రీనివాస రావు, వెల్దుర్తి ఎస్ఐ షేక్ సమందర్ వలి, నాగార్జునసాగర్ ఎస్ఐ మహమ్మద్ షఫీ మరియు ఇతర పోలీస్ స్టేషన్ ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో దొంగల బీభత్సం.. బంగారం షాపులో నగల అపహారణ.



**దామరచర్ల మండలం.మే 9.(జనసముద్రం న్యూస్):**
మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల శ్రీ విజయ జ్యువెలరీ షాప్ లో గురువారం నాడు అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు,ఉదయం ఆరు గంటలకు స్థానికులు చూసి షాప్ యజమాని కాలే బ్రహ్మయ్యకు సమాచారం అందించగా సమాచారం అందుకున్న బ్రహ్మయ్య షాప్ దగ్గరకు వచ్చి చూడగా షట్టర్ పగలగొట్టి బంగారు ఆభరణాలు మరియు వెండి దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకుసమాచారంఇచ్చారు,
సమాచారం అందుకున్నటువంటి వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించేందుకు క్లూజ్ టీంతో పరిశీలించి 20 నుంచి 30 తులాల నగలు అపహరణ జరిగినట్టుగా గుర్తించారు,
దొంగతనం జరిగిన ప్రదేశాన్ని డీఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్ పరిశీలించారు.

## భారత ముద్దుబిడ్డ మురళీ నాయక్ కు అశ్రునివాళి సమర్పించిన మదనపల్లి యువకులు





**జనసముద్రం న్యూస్,మదనపల్లి,09 మే2025:**
భారత్ -పాక్ మధ్య జరుగుతున్న కాల్పుల్లో వీరమరణం పొందిన మన సత్యసాయి జిల్లాకు చెందిన ఎం మురళి నాయక్ కు మదనపల్లి యూత్ లీడర్స్ గొల్లపల్లి రింగ్ రోడ్ లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించి మురళి నాయక్ అమర్ రహే అని నినాదాలకు పెద్ద ఎత్తున కోతుల ర్యాలీ కూడా నిర్వహించారు. మరియు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దరువూరి వంశీకృష్ణ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్ మే 09.**
శుక్రవారం సాయంత్రం పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని, రఘురాం నగర్ లో దరువూరి నాగేశ్వరరావు గారి స్వగృహంలో వీరి పెద్ద కుమార్డు యువ కాంట్రాక్టర్ దరువూరి వంశీకృష్ణ యొక్క జన్మదిన సందర్భంగా సత్తెనపల్లి సబ్ కోర్ట్ ఏ.పి. పి బగ్గి నరసింహారావు,సీనియర్ న్యాయవాది బి.ఎల్ .చిన్నయ్య లు ముందుగా శాలువాతో సత్కరించారు, అనంతరం అందరు సీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.డి. ఎన్.ఆర్ పౌండేషన్ ద్వారా ప్రజలకు అందింస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ కోర్ట్ ఏ.పి.పి బగ్గి నరసింహారావు,సీనియర్ న్యాయవాదులు బి.ఎల్ .చిన్నయ్య ,దివ్వెల శ్రీనివాసరావు,తెదేపా నాయకులు బిక్కి నాగేశ్వరరావు, కామ్రేడ్ కంబాల శ్రీనివాసరావు,దాసరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.